బాధ్యతాయుత పౌరులకు మార్గదర్శకాలు

ప్రాథమిక విధులు

- భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో పౌరులకు హక్కులతో పాటు కొన్ని తప్పనిసరి బాధ్యతలు కూడా ఉంటాయి.
- ఈ బాధ్యతలే ప్రాథమిక విధులుగా రాజ్యాంగంలో పొందుపరిచారు. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడటంలో, జాతీయ సమైక్యతను పెంపొందించడంలో, పౌరుల్లో క్రమశిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలను ప్రోత్సహించడంలో ప్రాథమిక విధులు కీలక పాత్ర పోషిస్తాయి.
- విద్యార్థులు, యువతరం ఈ విధుల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరం.

ప్రాథమిక విధులు :

- ప్రాథమిక విధులను 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా స్వరణ్‌సింగ్ కమిటీ సిఫారసుల మేరకు భారత రాజ్యాంగంలో చేర్చారు. ఇవి రాజ్యాంగంలోని IV-A భాగంలో ఆర్టికల్ 51-A కింద పొందుపరచారు. మొదట పది ప్రాథమిక విధులను చేర్చగా, 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ విధిని చేర్చారు. ఈ విధులు పూర్వపు సోవియట్ యూనియన్ (USSR) రాజ్యాంగ ప్రభావంతో వీటిని రాజ్యాంగంలో పొందుపరిచారు.

ప్రాథమిక విధుల జాబితా (ఆర్టికల్ 51-A)
దేశ పౌరులందరూ నిర్వర్తించవలసిన ప్రాథమిక విధులు

ఎ) రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలి.
బి) మన జాతీయ స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి నిచ్చిన ఉన్నత ఆదర్శాలను గౌరవించాలి, అనుసరించాలి.
సి) భారతదేశ సార్వభౌమాధికారాన్ని, ఐక్యతను, సమగ్రతను సమర్థించాలి, పరిరక్షించాలి.
డి) దేశాన్ని రక్షించుకోవాలి, దేశ రక్షణకు ఎప్పుడు పిలుపు వచ్చినా దేశసేవకు సిద్ధంగా ఉండాలి.
ఇ) మతృభాష, ప్రాంతీయ లేదా వర్గ వైవిధ్యాలను అధిగమించి, భారతదేశ ప్రజలందరిలో సామరస్యాన్ని, ఉమ్మడి సోదరభావాన్ని పెంపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలి.
ఎఫ్) దేశ సంస్కృతి గొప్ప వారసత్వాన్ని విలువైన దిగా పరిగణించి, పరిరక్షించాలి.
జి) అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించాలి, మెరుగుపరచాలి, జీవుల పట్ల కారుణ్యం కలిగి ఉండాలి.
హెచ్) శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, పరిశోధనా దృక్పథాన్ని, సంస్కరణ స్ఫూర్తిని పెంపొందించాలి.
ఐ) ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించాలి, హింసను విడనాడాలి.
జె) వ్యక్తిగత, సామూహిక కార్యకలాపాల అన్ని రంగాల్లో శ్రేష్ఠత కోసం కృషి చేయాలి, తద్వారా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలి.
కె) తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఆరు నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు విద్యా అవకాశాలను కల్పించాలి (86వ సవరణ, 2002 ద్వారా చేర్చబడింది).

ప్రాథమిక విధుల లక్షణాలు

నైతిక, పౌర బాధ్యతలు

- కొన్ని విధులు నైతిక బాధ్యతలను (ఉదాహరణకు, స్వాతంత్ర్య పోరాట ఆదర్శాలను గౌరవించడం) కలిగి ఉండగా, మరికొన్ని పౌర బాధ్యతలను (ఉదాహరణకు రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని గౌరవించడం) కలిగి ఉంటాయి.

పౌరులకు మాత్రమే వర్తింపు

- ప్రాథమిక హక్కులు విదేశీయులకు కూడా వర్తించినప్పటికీ, ప్రాథమిక విధులు కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తాయి.

న్యాయ సంరక్షణ లేనివి (Non-Justicible)

- ప్రాథమిక హక్కుల వలె వీటికి ప్రత్యక్షంగా న్యాయస్థానాల ద్వారా అమలు పరిచే అవకాశం లేదు. అంటే, పౌరులు ఈ విధులను నిర్వర్తించకపోతే వారిపై నేరుగా న్యాయ చర్యలు తీసుకోవడానికి వీలుండదు. అయితే, కొన్ని విధులను పార్లమెంటు చేసిన చట్టాల ద్వారా పరోక్షంగా అమలు చేయవచ్చు. ఉదాహరణకు, జాతీయ పతాకాన్ని అగౌరవపరిస్తే సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హులు.

మార్గదర్శకాలు

- పౌరులు తమ ప్రవర్తనను ఎలా మలచుకోవాలో, దేశం పట్ల తమ బాధ్యతలను ఎలా నిర్వర్తించాలో తెలియజేసే మార్గదర్శకాలుగా ఇవి పనిచేస్తాయి.

రాజ్యాంగ వివరణలో సహాయకారి

- ఏదైనా చట్టం రాజ్యాంగబద్ధతను నిర్ణయించడంలో న్యాయస్థానాలకు ఈ విధులు సహాయపడతాయి. ఒక చట్టం ప్రాథమిక విధులకు అనుగుణంగా ఉంటే, దాన్ని సమర్థించే అవకాశం ఉంటుంది.

క్రమశిక్షణ, నిబద్ధత

- పౌరుల్లో క్రమశిక్షణ, నిబద్ధత జాతీయ లక్ష్యాల పట్ల అంకితభావాన్ని పెంపొందించడానికి ఇవి ఉద్దేశించబడ్డాయి.

ప్రాథమిక విధుల అమలుపై కమిటీ (వర్మ కమిటీ)

- ప్రాథమిక విధుల అమలు, వాటిపై అవగాహన కల్పించే మార్గాలను అన్వేషించడానికి 1998లో భారత ప్రభుత్వం జస్టిస్ జె.ఎస్. వర్మ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. 1999లో ఆ కమిటీ రిపోర్ట్‌ను ఇచ్చింది.
- ప్రాథమిక విధుల బోధన కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం.

కమిటీ సిఫారసులు

- ప్రాథమిక విధులు అమల్లోకి వచ్చిన రోజు 'జనవరి 3'ను ప్రాథమిక విధుల దినోత్సవంగా జరుపుకోవాలి
- ప్రాథమిక విధుల గురించి మీడియాలో విస్తృత ప్రచారం కల్పించాలి
- అన్ని విద్యాలయాల్లో ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్)ని తప్పక ప్రవేశపెట్టాలి
- ఈ కమిటీ పరిశీలన ప్రకారం ప్రాథమిక విధులను అమలు చేయడానికి రాజ్యాంగంలో ఎటువంటి చట్టాలు లేవు. కానీ పార్లమెంటు వివిధ సందర్భాల్లో రూపొందించిన చట్టాల ఆధారంగా కొన్ని ప్రాథమిక విధులు అమలు చేయవచ్చు.

వర్మ కమిటీ గుర్తించిన కొన్ని ముఖ్యమైన చట్టపరమైన నిబంధనలు

- జాతీయ గౌరవ చిహ్నాల అవమాన నిరోధక చట్టం, 1971 (Prevention of Insults to National Honour Act, 1971): ఇది భారత రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అగౌరవపరచడాన్ని నిషేధిస్తుంది. (విధి 'ఎ'కు సంబంధించింది)
- పౌర హక్కుల పరిరక్షణ చట్టం, 1955 (Protection of Civil Rights Act, 1955): మతం, జాతి, కులం, పుట్టిన ప్రదేశం ఆధారంగా వివక్ష చూపడాన్ని, అంటరానితనాన్ని శిక్షార్హం చేస్తుంది. (విధి 'ఇ'కు సంబంధించింది)
- చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం, 1967 (Unlawful Activities (Prevention) Act, 1967): మత ప్రాతిపదికన లేదా ఇతర ప్రాతిపదికన వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించడానికి వీలు కల్పిస్తుంది. (విధి 'సి', 'ఇ'లకు సంబంధించింది)
- ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 (Representation of the People Act, 1951): అవినీతికరమైన పద్ధతులకు పాల్పడినందుకు, మతం, జాతి, కులం, భాష ప్రాతిపదికన ఓట్లు అడిగినందుకు పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ సభ్యులను అనర్హులుగా ప్రకటించడానికి నిబంధనలను కలిగి ఉంది. (విధి 'ఇ'కు సంబంధించింది)
- వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 (Wildlife (Protection) Act, 1972): అరుదైన, అంతరించిపోతున్న జాతుల వేట, వాణిజ్యాన్ని నిషేధిస్తుంది. (విధి 'జి'కు సంబంధించింది)
- అటవీ (సంరక్షణ) చట్టం, 1980 (Forest (Conservation) Act, 1980): విచక్షణారహితంగా అడవులను నాశనం చేయడాన్ని, అటవీ భూములను అటవీయేతర ప్రయోజనాలకు మళ్లించడాన్ని తనిఖీ చేస్తుంది. (విధి 'జి'కు సంబంధించింది)
- భారతీయ శిక్షాస్మృతి (Indian Penal Code - IPC): మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలను, మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తుంది. (విధి 'ఇ', 'ఎఫ్'కు సంబంధించింది)
- ప్రాథమిక విధులను పాఠశాల పాఠ్యప్రణాళికలో చేర్చాలని, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని, మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని వర్మ కమిటీ సిఫారసు చేసింది.
- ప్రాథమిక విధులు కేవలం రాజ్యాంగంలో పొందుపరిచిన అక్షరాలు కావు. అవి ప్రతి పౌరుడి నైతిక బాధ్యతను, దేశ నిర్మాణంలో వారి పాత్రను గుర్తుచేస్తాయి. హక్కులు బాధ్యతల నుంచి విడదీయరానివి. పౌరులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే హక్కులకు నిజమైన సార్థకత చేకూరుతుంది. విద్యార్థి దశ నుంచే ప్రాథమిక విధులపై అవగాహన పెంపొందించుకోవడం, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చు. తద్వారా దేశ సమగ్రత, సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలలో పురోగతి సాధించి, భారతదేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చవచ్చు. ప్రతి ఒక్కరూ నేను దేశానికి ఏమి చేయగలను? అని ప్రశ్నించుకుని, తమ విధులను నిర్వర్తించడమే దేశభక్తికి నిదర్శనం.

గ్రూప్స్, ఎస్ఐ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ

ప్రాథమిక విధులు - సుప్రీంకోర్టు జడ్జిమెంట్స్

1. ఎం.సీ మెహతా Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1988)

- పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ నైతిక బాధ్యత
- విద్యాసంస్థలు పౌరులను పర్యావరణ పరిరక్షణ, పెంపుదలలో భాగంగా విద్యావంతులను చేయాలి. అందుకు తగిన శిక్షణను వారానికి కనీసం ఒక గంట అయినా ఇవ్వాలి. అదేవిధంగా పిల్లలకు పర్యావరణ విద్య పట్ల పాఠ్యపుస్తకాలు ఉండాలి.

AIIMS స్టూడెంట్స్ యూనియన్ Vs AIIMS (2001)

- ప్రాథమిక విధులు న్యాయస్థానాల ద్వారా అమలు జరగనప్పటికీ, రాజ్యాంగాన్ని వివరించడంలో ఉపయోగపడుతుంది
- ఒక వ్యక్తి సమర్థత అనే ప్రాథమిక విధిని కాపాడటంలో దేశం చర్యలు చేపట్టాలి
- ప్రాథమిక విధులు సామాజిక జీవనానికి, దేశ సమగ్రతకు ఆదర్శం

అరుణారాయ్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (2002)

- నేషనల్ కరిక్యులం ఫ్రేం వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ రాజ్యాంగ విరుద్ధంగా లౌకికత్వానికి వ్యతిరేకంగా ఉన్నదని ఈ కేసు ఫైల్ అయింది
- తీర్పులోని అంశాలు - ప్రతి మతాన్ని సమానంగా చూడాలి, మత సామరస్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి, విశ్వజనీన విలువలైన నిజం, ప్రేమ, శాంతి అనే అంశాలు విద్యకు మూలమవ్వాలి

స్టేట్ ఆఫ్ గుజరాత్ Vs మీర్జాపూర్ మోతీ ఖురేషీ కసబ్ జమాత్ (2006)

- గోవధకు వ్యతిరేకంగా ఈ కేసులో తీర్పు ఇచ్చారు. 51A(g) ప్రకారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జంతు సంరక్షణ కూడా భాగమని పేర్కొంది

భారత ప్రభుత్వం Vs జార్జి ఫిలిప్ (2007)

- వ్యక్తి అన్ని రంగాల్లోనూ ఔన్నత్యం సాధించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేయడం ఆర్టికల్ 51A(j)లో భాగం అని తీర్పునిచ్చింది.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో...

విద్య, ఉద్యోగ సమాచారం

దివ్యాంగజన్‌లో...

సికింద్రాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్ (దివ్యాంగజన్)తో పాటు ఇతర రీజినల్ సెంటర్లలో కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** డీఈడీ ఎస్ఈ (ఐడీడీ), డీఈసీఎస్ఈ (ఐడీ), డీవీఆర్ (ఐడీ), బీఈడీ ఎస్ఈ (ఐడీడీ), ఎంఈడీ ఎస్ఈ (ఐడీ) తదితరాలు
- ఈ కోర్సులను ఎన్ఐఈపీఐడీ సికింద్రాబాద్, నోయిడా, కోల్‌కతా, నవీ ముంబై, దావణగెరె, రంజన్‌డాగన్, నెల్లూర్ క్యాంపస్ (ఆర్‌సీ)లు ఆఫర్ చేస్తున్నాయి.
- దరఖాస్తు, అర్హతలు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.niepid.nic.in

హిందుస్థాన్ పెట్రోలియంలో...

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** ఇంజినీర్స్, సీఏ, హెచ్ఆర్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, జూనియర్ ఎగ్జిక్యూటివ్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, సేల్స్, సేఫ్టీ, లీగల్, అఫీషియల్ లాంగ్వేజ్ తదితరాలు
- ఈ పోస్టులకు ఫ్రెషర్స్, ఎక్స్‌పీరియన్స్‌డ్ వారికి ఉన్నాయి.
- **పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు**
- **వెబ్‌సైట్:** www.hindustanpetroleum.com

ఎన్‌పీసీఐఎల్‌లో...

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 97
- **పోస్టులు:** స్టయిఫండరీ ట్రెయినీ/సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నీషియన్, గ్రేడ్-1 అసిస్టెంట్ (హెచ్ఆర్, ఎఫ్&ఏ, సీఏఎం)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** www.npcilcareers.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- **పోటీ పరీక్షలు:** కరెంట్ అఫైర్స్, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కాంచీపురంలోని ప్రసిద్ధ కైలాసనాథ ఆలయ నిర్మాత?

గ్రూప్ డి, ఆర్,ఆర్‌బి ప్రత్యేకం
హిస్టరీ

1. పల్లవులు విదేశీయులు అని వాదించిన చరిత్రకారుడు?
1. నీలకంఠ శాస్త్రి 2. పరబ్రహ్మ శాస్త్రి
3. లూయిస్ రైస్ 4. వీ.ఏ.స్మిత్
2. మహా పల్లవ వంశ స్థాపకుడు?
1. సింహ విష్ణువు 2. మహేంద్ర వర్మ
3. రవి వర్మ 4. నరసింహ వర్మ
3. సింహవిష్ణువు వల్ల తమిళ భూమిలో అణచివేతకు గురైనవారు?
1. కలభ్రులు
2. ఆనంద గోత్రజులు
3. ఇక్ష్వాకులు 4. విష్ణుకుండినులు
4. మహాపల్లవుల కాలంలో కృష్ణ ప్రాంతాన్ని ఏ విధంగా పిలిచేవారు?
1. పుల్లలూర్ 2. కర్మరాష్ట్రం
3. కోనసీమ 4. లాటరాజ్యం
5. నీలకంఠ శాస్త్రి ప్రకారం సింహవిష్ణు పరిపాలన కాలం?
1. క్రీ.శ 550-92 2. క్రీ.శ 550-60
3. క్రీ.శ 550 -70 4. క్రీ.శ. 555-90
6. సింహవిష్ణువు తండ్రి?
1. సింహ వర్మ 2. ఆదిత్య వర్మ
3. మహేంద్ర వర్మ 4. నర్సింహ వర్మ
7. ఏ బాదామి చాళుక్య రాజుతో సింహ విష్ణువు పోరాడాడని కొందరు చరిత్రకారులు భావించారు?
1. మొదటి పులకేశి
2. రెండో పులకేశి
3. కీర్తి వర్మ 4. మంగళేశుడు
8. సింహవిష్ణువు ఆరాధించిన దేవుడు?
1. ఇంద్రుడు 2. బ్రహ్మ
3. వినాయకుడు 4.విష్ణువు
9. సింహవిష్ణువు ఆస్థాన కవి?
1. దండి 2. భారవి
3. పొన్న 4. రన్నడు
10. 'కిరాతార్జునీయం' అనే సంస్కృత రచన ఎవరి కృతి?
1. కాళిదాసు 2. భారవి
3. దామోదరకవి 4. పంపకవి
11. మహాబలిపురంలో ఆదివరాహ గుహలో ఉన్న ప్రతిమలు?
1. లక్ష్మీ-దుర్గ 2. చండి- లక్ష్మి
3. పార్వతి- సరస్వతి
4. పైవేవికావు
12. క్రీ.శ 600- 630 వరకు పరిపాలించిన పల్లవరాజు?
1. సింహ వర్మ
2. మొదటి మహేంద్ర వర్మ
3. నరసింహ వర్మ
4. సింహవిష్ణువు
13. కాంచీపురం ఏ నది తీరాన ఉంది?
1. కృష్ణా 2. కావేరి
3. ప్రాణహిత 4. వేగవతి
14. ''గుణభర'' అనే బిరుదు పొందిన పల్లవ రాజు?
1. సింహవిష్ణువు
2. మొదటి మహేంద్ర వర్మ
3. నరసింహ వర్మ
4. రెండో మహేంద్ర వర్మ
15. ఏ పల్లవరాజు తొలిసారి తొండైమండలంలో గుహాలయాలు నిర్మించాడు?
1. సింహవిష్ణువు
2. మొదటి మహేంద్ర వర్మ
3. నరసింహవర్మ
4. రెండో మహేంద్ర వర్మ
16. మొదటి మహేంద్ర వర్మకు సమకాలికుడైన బాదామి చాళుక్యరాజు?
1. మొదటి పులకేశి
2. రెండవపులకేశి 3. కీర్తివర్మ
4. మంగళేశుడు
17. పుల్లలూరు యుద్ధం ఎవరి మధ్య జరిగింది?
1. నరసింహవర్మ- కీర్తి వర్మ
2. మొదటి మహేంద్ర వర్మ- రెండో పులకేశి
3. సింహవిష్ణువు- జయసింహుడు
4. రెండో మహేంద్ర వర్మ- విష్ణు వర్ధనుడు
18. 'పిత్తన్న వాసల్‌కు చెందిన చిత్రలేఖనాలు ఎవరి కాలం నాటివి?
1. మొదటి మహేంద్ర వర్మ
2. రెండో మహేంద్ర వర్మ
3. దంతి వర్మ 4. రాజసింహ
19. మొదటి మహేంద్ర వర్మ రచించిన గొప్ప గ్రంథం?
1. మత్తమహిమ 2. మత్తమాధుర్యం
3. మత్తసంభూతి
4. మత్తవిలాస ప్రహసనం
20. శివభక్తుడైన 'అప్పర్' ప్రోద్బలంతో పల్లవ రాజైన మొదటి మహేంద్ర వర్మ శైవుడిగా మారాడు. కాని ప్రారంభంలో అతడు ఆదరించిన మతం?
1. జైనం 2. బౌద్ధం
3. హిందూమతం 4. వైష్ణవం

21. మొదటి మహేంద్ర వర్మ బ్రహ్మ, ఈశ్వరుడు, విష్ణువులకు గుహాలయాలు కట్టించాడని తెలిపే శాసనం?
1. కాంచీపుర శాసనం
2. మహేంద్రవాడి శాసనం
3. తిరుచనాపల్లి శాసనం
4. మండగపట్టు శాసనం
22. మొదటి మహేంద్ర వర్మ కొండచరియలను తొలిపించి కింది ఏ చోట గుహాలయం నిర్మించలేదు?
1. మామండూరు 2. తిరుపతి
3. దళవానూరు 4. మహేంద్రవాడి
23. పల్లవ మొదటి మహేంద్ర వర్మ ఏ సంగీతాచార్యుని వద్ద సంగీతం నేర్చుకొన్నాడు?
1. వీణాచార్యుడు 2. బ్రహ్మశాస్త్రి
3. రుద్రాచార్యుడు 4. కోటాచార్యుడు
24. మొదటి మహేంద్ర వర్మ నిర్మించిన పెద్ద తటాకం(చిత్రమేఘ) ఉన్న ప్రాంతం?
1. కాంచీపురం 2. మహాబలిపురం
3. మామండూరు 4. మహేంద్రవాడి
25. మామల్లపురంలోని పంచపాండవ రథాల నిర్మాత?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నరసింహ వర్మ
3. భీమవర్మ 4. రవికీర్తి
26. పల్లవుల కాలం నాటి శిల్పాల్లో 'గంగావతరణం' అతి ప్రధానమైంది. దీన్ని 'రాతిలో రచించిన ఒక శాస్త్రీయ పద్య కావ్యం అని ఏ చరిత్రకారుడు అన్నాడు?
1. వీ ఏ స్మిత్
2. నేలటూరి వెంటకరమణయ్య
3. పరబ్రహ్మ శాస్త్రి
4. నీలకంఠ శాస్త్రి
27. 'మహామల్లుడనే' బిరుదు ధరించిన పల్లవరాజు?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నర్సింహ వర్మ
3. గోవింద వర్మ
4. కీర్తి వర్మ
28. సింహళ దేశంలో సింహాసనంపై మారవర్మను పునఃప్రతిష్ఠచేసింది?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నర్సింహ వర్మ
3. కంప వర్మ 4. రవికీర్తి
29. మొదటి నరసింహ వర్మ చాళుక్యుల సైన్యాలను ఏ యుద్ధంలో ఓడించాడు?
1. పుల్లలూరు 2. కాంచీపురం
3. మణిమంగళ 4. నర్మదా నది తీరాన
30. 'వాతాపి కొండ' బిరుదు ధరించిన రాజు?
1. అపరాజిత
2. మొదటి నరసింహ వర్మ
3. రెండో పరమేశ్వర
4. నృపతుంగ వర్మ
31. మొదటి నరసింహ వర్మ కాలంలో 'పల్లవ రాజ్యంలో సంచరించిన చైనా బాటసారి?
1. ఫాహియాన్ 2. ఇత్సింగ్
3. హ్యూయన్‌త్సాంగ్ 4. ఎవరూకాదు
32. 'కాంచీపురం ఘటిక'లో వైదిక విద్యలను అభ్యసించిన బౌద్ధ తర్కశాస్త్రవేత్త ఎవరు?
1. సుందరమూర్తి 2. మహావీర
3. దిఙ్నాగుడు
4. మౌనవ్రతుడు
33. పల్లవుల కాలం నాటి సుప్రసిద్ధ ఓడరేవు పట్టణం?
1. కాంచీపురం 2. మండనూరు
3. తిరుచునాపల్లి 4. మహాబలిపురం
34. భైరవ కొండలో ఉన్న గుహాలయ నిర్మాత?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నరసింహ వర్మ
3. రవి వర్మ 4. కీర్తిశక్తి
35. 'రాజసింహ' బిరుదాంకితుడైన పల్లవరాజు ఎవరు?
1. నంది వర్మ
2. రెండో నరసింహ వర్మ
3. భీమ వర్మ 4. ఎవరూకాదు
36. కాంచీపురంలోని ప్రసిద్ధ కైలాసనాథ ఆలయ నిర్మాత?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నరసింహ వర్మ
3. మూడవ మహేంద్ర వర్మ
4. రాజసింహుడు
(రెండో నరసింహ వర్మ)
37. జగద్గురు శంకరాచార్యులు ఏ పల్లవరాజుకు సమకాలీనుడంటారు?
1. మొదటి మహేంద్ర వర్మ
2. మొదటి నరసింహ వర్మ
3. రాజసింహుడు
4. సింహవిష్ణువు
38. రెండో పరమేశ్వర వర్మ పరిపాలనకాలంలో ఏ బాదామి చాళుక్య రాజు కంచిలో ప్రవేశించాడు?
1. రణరాగుడు 2. కీర్తి వర్మ
3. యువరాజు రెండో విక్రమాదిత్యుడు
4. జయసింహ
39. ఏ శాసనం వల్లవ ప్రభుత్వ మంత్రివర్గాన్ని పేర్కొన్నది?
1. మండగపట్టు శాసనం
2. తిరుచునాపల్లి శాసనం
3. వైకుంఠ పరమేశ్వర వర్మ
4. మొదటి నంది వర్మ
40. చైనా చక్రవర్తి వద్దకు రాయబారం పంపిన పల్లవ రాజు?
1. రాజసింహుడు
2. మొదటి పరమేశ్వర వర్మ
3. రెండో పరమేశ్వర వర్మ
4. మొదటి నంది వర్మ
41. బాహూర్ తామ్రశాసనం ఏ రాజుకు చెందింది?
1. గోవింద వర్మ 2. అపరాజిత వర్మ
3. నృపతుంగ వర్మ 4. కంప వర్మ
42. రెండో నంది వర్మ సేనాధిపతి?
1. జయచంద్రుడు 2. శ్రీఉదయుడు
3. భానుచంద్రుడు 4. ఉదయచంద్రుడు
43. పల్లవుల చిహ్నం?
1. అశ్వం 2. రథం
3. వృషభం 4. సూర్యుడు
44. హ్యూయాన్‌త్సాంగ్ కాంచీపురంలో ఎన్ని సంఘారామాలున్నాయని పేర్కొన్నాడు?
1. 50 2. 200
3. 150 4. 100
45. పల్లవుల కాలంలో గూఢచారులను ఏ పేరుతో పిలిచేవారు?
1. సంజరంతకులు
2. దూతికలు 3. అమాత్యులు
4. ఎవరూ కాదు
46. 'అష్టాదశపరిహార' అనే పన్నులు ఏ కింది దక్షిణాపథ చక్రవర్తులు వసూలు చేశారు?
1. వేంగీచాళుక్యులు
2. పల్లవులు
3. నవీన చోళులు
4. బాదామి చాళుక్యులు
47. పల్లవుల కాలంలో మహామల్లపురంతో పాటు విదేశీ వ్యాపారంలో కీలక పాత్ర వహించిన మరో ఓడరేవు పట్టణం?
1. కాంచీపురం
2. నాగపట్టణం
3. పుల్లలూరు
4. దళవానూర్
48. స్వతంత్ర చోళవంశ స్థాపకుడు?
1. మొదటి పరాంతకుడు
2. విజయాలయుడు
3. రెండో పరాంతకుడు
4. రాజేంద్రుడు
49. విజయాలయ చోళుని కుమారుడెవరు?
1. మొదటి ఆదిత్యుడు
2. మొదటి రాజేంద్రుడు
3. వీర చోళుడు
4. రెండో ఆదిత్యుడు
50. విజయాలయుడు ఎక్కడ నిశుంభసూదిని (దుర్గ) ఆలయాన్ని నిర్మించాడు?
1. కాంచీపురం 2. మదురై
3. తంజావూరు 4. ఉత్తరమేరూర్
51. చివరి పల్లవ రాజైన అపరాజిత వర్మను వధించి కాంచీపురం ఆక్రమించిన చోళరాజు?
1. విజయాలయుడు
2. మొదటి పరాంతకుడు
3. మొదటి ఆదిత్యచోళుడు
4. రాజరాజు
52. ఏ చోళ చక్రవర్తి 'మదురైకొండ' బిరుదు ధరించాడు?
1. ఆదిత్యచోళుడు
2. రాజరాజు
3. మొదటి పరాంతకుడు
4. రాజేంద్రుడు
53. మొదటి పరాంతకుడు వల్లాల యుద్ధంలో (క్రీ.శ 916) ఓడించిన రాష్ట్రకూటరాజు?
1. దంతిదుర్గుడు
2. మొదటి గోవిందుడు
3. రెండో కృష్ణుడు
4. రెండో విజయాలయుడు
54. చాళుక్య- చోళుల పాలన ఏ రాజుతో ప్రారంభమైంది?
1. రాజాధిరాజు
2. కుళోత్తుంగచోళుడు
3. అధిరాజేంద్రుడు
4. వీర రాజేంద్రుడు
55. తక్కోలం యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1. క్రీ.శ 945 2. క్రీ.శ 950
3. క్రీ.శ 946 4. క్రీ.శ 949

జవాబులు

1.3	2.1	3.1	4.2	5.4
6.1	7.3	8.4	9.2	10.2
11.1	12.2	13.4	14.2	15.3
16.2	17.2	18.1	19.4	20.1
21.4	22.2	23.3	24.3	25.2
26.4	27.2	28.2	29.3	30.2
31.3	32.3	33.4	34.1	35.2
36.4	37.3	38.3	39.3	40.1
41.3	42.4	43.3	44.4	45.1
46.2	47.2	48.2	49.1	50.3
51.3	52.3	53.3	54.2	55.4

తెలుగు అకాడమీ సౌజన్యంతో